


2 లో..

## సిపిఎం నేతల ముందస్తు అరెస్టు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 07 అక్టోబర్ 2025 పేజీలు : 14

# త్రిపురారంలో జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఆకస్మిక తనిఖీలు





మండలంలోనిత్రిపురారంలో ఉన్న తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ మినీ గురుకులాన్ని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ త్రిపాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గిరిజన బాలికల సంక్షేమ మినీ గురుకులాన్ని తనిఖీ చేసి సెలవుల తర్వాత పాఠశాలకు వచ్చిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వారి పేర్లు, వివరాలు , ఇష్టం ఉన్న సబ్జెక్టులు ,తదితర అంశాలను ముచ్చటించారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు చెప్పారు.

వార్త 2లో



## శిక్షణ తరగతులకు హాజరు కాని వారిపై చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

# అక్రమ కట్టడాలు నిర్మిస్తే ఉపేక్షించేది లేదు

### నల్గొండ మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్

**నల్గొండ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)**

నల్గొండ ప్రకాశం బజార్ చిత్ర ఎలక్ట్రానిక్స్ వెనుకాల అక్రమ కమర్షియల్ నిర్మాణం కట్టడంపై నల్గొండ మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ సీరియస్ యాక్షన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. అక్రమంగా కట్టడాలు నిర్మిస్తే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. కన్ సెక్షన్ వద్ద టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి తనిఖీ చేశారు.డ్రైన్ ఎంక్రోచ్మెంట్ కన్నెక్షన్ ఆధారంగా కన్నెక్షన్ యజమానులకు నోటీసులు జారీచేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు అయిన కూడా ఆ ఇచ్చిన నోటీసులను అన్నిటిని తుంగలోతొక్కి ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమ కట్టడాలు నిర్మించారు. స్థానికులు పడుతున్న అవస్థలను గుర్తించి అధికారులు చొరవ తీసుకొని ఈరోజు మున్సిపల్ కమిషనర్ మరి



కొంతమంది అధికారులతో కలిసి ఆయన ప్రకాశం బజార్ చిత్ర ఎలక్ట్రానిక్స్ వెనకాల భాగంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపాలిటీ సిబ్బంది మరియు కాలనీవాసులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





2 లో..

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి వర్గీకరణ చేయాలి...

...రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశయ్య

# సిపిఎం నేతల ముందస్తు అరెస్టు

**ప్రభుత్వం రైతులకు న్యాయం చేయలేక అరెస్టులు చేస్తుంది**

**సిపిఎం నేతల ఆరోపణలు**

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 06, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం బాధిత రైతులకు న్యాయం చేయకుండానే రోడ్డు పనులను ముందుకు తీసుక పోవడం దారుణమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జి శ్రీనివాస చారి ఆరోపించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ట్రిబుల్ ఆర్ బాధిత రైతులతో హెచ్ఎండిఏ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపునిచ్చారు. ధర్నాకు వెళ్తున్నారనే సమాచారంతో పోలీసులు ముందస్తుగానే తెల్లవారుజామున నేతలందర్నీ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. విషయం తెలుసుకున్న బాధిత రైతులు సైతం పోలీస్ స్టేషన్ను చేరుకున్నారు. వీరందరినీ మధ్యాహ్నం వరకు అక్కడే ఉంచిన పోలీసులు అనంతరం వదిలివేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసచారి మాట్లాడుతూ రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతులకు న్యాయం చేస్తాను అని చెబుతూనే రోడ్డు పనులను మొదలు పెడుతున్నారని విమర్శించారు. అటు బిజెపి ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా ట్రిబుల్ ఆర్ పేరుతో రైతులను మంచిస్తున్నాయన్నారు. పోలీసుల చేత నిర్బంధం చేస్తే రైతులు ఉద్యమించకుండా ఉంటారా అని ప్రశ్నించారు. రైతులకు న్యాయం చేసే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, నాయకులు కద్తాల భిక్షం, బద్దుల వెంకటయ్య, గాజుల అంజయ్య, సుదర్శన చారి, రైతులు పుష్పారెడ్డి, పుల్లారెడ్డి, మల్లేష్, నాగార్జున ఉన్నారు.

# త్రిపురారంలో జిల్లా కలెక్టర్ త్రిపాఠి ఆకస్మిక తనిఖీలు

**త్రిపురారం అక్టోబర్ 6 ( ప్రజా జ్యోతి)**

మండలంలోనిత్రిపురారంలో ఉన్న తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ మినీ గురుకులాన్ని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ త్రిపాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా గిరిజన బాలికల సంక్షేమ మినీ గురుకులాన్ని తనిఖీ చేసి సెలవుల తర్వాత పాఠశాలకు వచ్చిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వారి పేర్లు, వివరాలు ,ఇష్టం ఉన్న సబ్జెక్టులు ,తదితర అంశాలను ముచ్చటించారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు చెప్పారు. పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు.విద్యార్థులు తరగతి గదిలో చదువుకోవడమే కాకుండా అక్కడే నెల పై పడుకుంటున్నారని తెలుసుకుని తక్షణమే 100 పరుపులను నల్గొండ నుండి పంపిస్తానని కలెక్టర్ చెప్పారు.మినీ గురుకులంలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులను ఆమె తనిఖీ చేశారు .సాధ్యమైనంత త్వరగా అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. మినీ గురుకులం గ్రౌండ్ లోతుగా ఉందని, మట్టి కావాలని ప్రిన్సిపల్ భారతి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి డాక్టర్లు, సిబ్బందితో



మాట్లాడారు. అంతేకాక ఫార్మసీలో స్టాక్ లో ఉన్న మందులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న పేషెంట్లు, వారికి అందిస్తున్న చికిత్స, రిజిస్టర్లు, రిపోర్టులు తదితర వివరాలను పరిశీలించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,మినీ గురుకులం ప్రిన్సిపల్ భారతి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్, తహసిల్దార్ ప్రమీల ,ఎంపీడీవో విజయలక్ష్మి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# శిక్షణ తరగతులకు హాజరు కాని వారిపై చర్యలు తప్పవు

**తురకపల్లి మండలం, అక్టోబర్ 06(ప్రజా జ్యోతి)**

శిక్షణా తరగతులకు హాజరు కాని వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం జెడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ప్రొసిడింగ్ ఆఫీసర్లకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు హాజరు కాని వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ఒక్కరు కూడా మినహాయింపు ఇవ్వబడదు అన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా విధులకు హాజరు కావాల్సిందేనని అన్నారు. ప్రతి ఒక్కరు శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని శిక్షణ కార్యక్రమం కు హాజరు కాని వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ ఎలక్షన్లో నిర్వహణలో ఎలాంటి తప్పులు చేయకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశు వైద్యాధికారి పి జానయ్య ,తహసిల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మండల ఎన్నికల ట్రైనర్స్ అశోక్, నాగిరెడ్డి, ప్రొసిడింగ్ అధికారులు పాల్గొన్నారు.

# గడ్డి మందుతాగి యువకుడు ఆత్మహత్య

వలిగొండ అక్టోబర్ 06(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మానసిక వ్యాధితో బాధపడుతూ గడ్డి మందుతాగి ఆత్మహత్యకు ప్రయత్నించి దవాఖానలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని ముద్దాపురం పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భూరెడ్డి అనిల్ రెడ్డి (23) అనే యువకుడు తన చిన్నతనంలో తల్లిదండ్రులను కోల్పోయి ఆత్మకూర్ ఎం మండలంలోని మేనమామ ఇంటి దగ్గర ఉంటు జీవనం సాగిస్తున్నాడు. పక్కనే ముద్దాపురం శివారులో ఉన్న ఎరువుల దుకాణంలో పనిచేస్తున్న ఇతను గత కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్నాడని, శనివారం ఉదయం తాను పనిచేస్తున్న ఎరువుల దుకాణంలో గడ్డి మందుతాగి అపస్మారక స్థితిలో కి వెళ్ళాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదారాబాద్ లోని ప్రయివేటు హాస్పిటల్కి తరలించి చికిత్స చేశారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ సోమవారం తెలిపారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి వర్గీకరణ చేయాలి...

## రజక వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి...

## రసాయన పరిశ్రమలలో రజక వృత్తి పని స్థానికులకే ఇవ్వాలి

## రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

## ...రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశయ్య

**చౌటుప్పల్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీ వర్గీకరణ చేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండల, మున్సిపల్ రజక మహాసభ జయశ్రీ ఫంక్షన్ హాల్ లో సోమవారం చామకూర యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చి 75 యేండ్లు అయిన రజకులు సామాజికంగా, ఆర్థిక, రాజకీయంగా తీవ్రంగా వెనకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ రజక వృత్తిపై వేలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, ఉపాధి కల్పించబడే చౌటుప్పల్ చుట్టుపక్కల ఉన్నటువంటి కెమికల్ కంపెనీల బట్టలు శుభ్రత చేసే వృత్తి పని స్థానిక రజక సొసైటీలకు ఇచ్చి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులకు సర్పంచి, ఎంపీటీసీ, వార్డ్ మెంబర్లుగా అవకాశాలు కల్పించాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించి ఒక వర్గీకరణ కూడా చేపట్టాలని ఆశయ్య ప్రభుత్వాన్ని కోరారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వృత్తిదారులకు సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతం చేయాలని, రజకులకు ప్రత్యేక సామాజిక భద్రతకు చట్టం చేయాలని, 50 ఏళ్లు నిండిన వృత్తిదారులందరికీ పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వారు సభలో తీర్మానాలను చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ మాట్లాడుతూ వృత్తి చేసే రజకులకు మోడ్రన్ ధోబీ ఘాట్లు మున్సిపాలిటీలో నిర్మించాలని, మెషైడ్ వాహనాలు అందించాలని, రజక ఫెడరేషన్ కు పాలకవర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ, జిల్లా గౌరవ అధ్యక్షులు బాతరాజు యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి చామకూరి యాదయ్య, మలిగే నరసింహ, మలిగే బాలకృష్ణ, కేతరాజు అచ్చయ్య, చిలక రాజు యాదగిరి, బాతరాజు సత్యం, పెదగంటి లింగస్వామి, బొల్లారం లక్ష్మీనారాయణ, గరిసే నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు శిక్షణ

**వలిగొండ అక్టోబర్ 06(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ప్రస్తుతం నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రొసీడింగ్ అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు సోమవారం మండలకేంద్రంలోని రైతువేదికలో ఎంపిడిఓ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, మాదవి, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీ ఆర్ ఎస్ నాయకుడు ప్రసన్నకుమార్ మృతి



**పెన్ పహాడ్ అక్టోబర్ 6(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ నాయకుడు దొంగరి ప్రసన్నకుమార్ (52 ) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి భార్య స్వప్న. ఒక కుమారుడు మణి,ఇద్దరు కుమార్తెలు ప్రవళిక. ప్రాస్విని. ఉన్నారు. అతని అతని అంత్యక్రియల్లో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు మునగాల మాజీ జడ్పిటిసి సుంకరి అజయ్ కుమార్. మండల బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు దొంగరి యుగంధర్ లు మృదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. అతను బీ ఆర్ యస్ అభివృద్ధికి అతను చేసిన సేవలను కొనియాడారు. అంతక్రియలో పాల్గొని సంతాపం తెలిపిన వారిలో వేరువేరు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న డీఎస్ పి లు మోహన్ కుమార్. పుష్పన్ కుమార్.మాజీ సర్పంచ్ లు దొంగరి సుధాకర్.మేకల శ్రీనివాస్.చెన్ను శ్రీనివాస్ రెడ్డి. నరేందర్. శ్రీరాములు. నాయకులు వలిశెట్టి సత్యనారాయణ,దొంగరి విజయకుమార్. కిషోర్. శ్రీరామ్ సత్యనారాయణ,శోభ,దొంగరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ఖండించిన దళిత గిరిజన ప్రజా సంఘాలు

**భువనగిరి,అక్టోబర్ 6(ప్రజాజ్యోతి )**

సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడికి యత్నించడాన్ని ఖండిస్తూ, దాడికి పాల్పడ్డవాన్ని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసన కార్య క్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా దళిత గిరిజన ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ,ప్రజా స్వామ్యా నికి పునాదిగా ఉన్న నాలుగు పిల్లర్లలో ఒకటైన న్యాయ వ్యవస్థకు ప్రదాన న్యాయ మూర్తిగా వ్యవహరిస్తున్న జస్టీస్,గావాయ్ పై దాడి ప్రయత్నం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈఘటన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో, చీకటిరోజాని,ఇట్టి సంఘనతను ప్రతీ ప్రజాస్వా మికవాది తీవ్రంగా ఖండిం చాలని అన్నారు.దాడికి పాల్పడ్డ, వ్యక్తిని దేశద్రోహిగా తీవ్రవాదిగా పరిగణించాలని మరొకసారి ఇలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు.భారత రాజ్యాంగం ప్రకారం అన్ని మతాలకు,కులాలకు సమాన హక్కులు,ఉన్నాయని కానీ కొందరు



మానవత్వాన్ని,మానవ విలువలను కాల రాస్తూ,మతోన్మాదులుగా మారి ఇలాంటి ఉగ్ర చర్యలకు పాల్ప డుతున్నారని అన్నారు. ఇలాంటివారి పట్ల చట్టం కఠినంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్యబండారు రవివర్ధన్ సిర్పంగ,శివలింగం ఇటుకల దేవేందర్ మాదిగ పాల్గొన్నారు.

# నేర నియంత్రలో సీసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి

**ప్రజల భద్రతను మెరుగుపరచడానికి సీసీ కెమెరాలు**

**ఒక సీసీ కెమెరా వంద మందితో సమానం**

**నల్గొండ డి ఎస్పి శివరాం రెడ్డి**

**నల్గొండ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)**





ఒక సీసీ కెమెరా వంద మంది సిబ్బందితో సమానం అని డిఎస్పి శివరాం రెడ్డి అన్నారు.నల్గొండ మండలం నర్సింభట్ల గ్రామం లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి, సి ఐ రాఘవరావు, రూరల్ ఎస్సై సైదా బాబు ప్రార%శీ%భించారు.ఈ సందర్భంగా డి ఎస్పి శివరాం రెడ్డి మాట్లాడుతూ..నేరాలను నియంత్రించడానికి మరియు ప్రజల భద్రతను మెరుగుపరచడానికి సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి అని అదే విదంగా నేరస్తులను గుర్తించుడంలో యంతగానో ఉపయోగపడుతాయని వారు అన్నారు. సి సి కెమెరాలు ఉన్న ప్రాంతంలో నేరాలు తక్కువ జరుగుతాయి అని, ఒకవేళ జరిగిన నిందితులను పట్టుకోవడానికి సులభం అవుతుందని వారు తెలిపారు. ఒక సీ సీ కెమెరా వంద మంది తో సమానం అని అన్నారు. ప్రజలు అందరు తమ ఇళ్ల వద్దా, షాప్ ల వద్దా సీ సీ కెమెరాలను ఎర్పాటు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రాఘవరావు, రూరల్ ఎస్సై సైదా బాబు,హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్య,కానిస్టేబుల్ తిరుమలేష్ జెల్ల కోటిలింగం,ప్రొఫెసర్ శ్యాంసుందర్,తాజుద్దీన్, గుండు వెంకటేశం,పంతంగి లింగయ్య, బొమ్మ గోనిసత్యనారాయణ, గ్రామ కార్యదర్శి,బల్లెం ప్రవీణ్ కుమార్, గుండెబోయిన సైదులు,చామకూరి మహేష్, కాసాని లింగస్వామి, ముక్కంలా శేఖర్, అంబటి సత్తయ్య,అంబటి అంజయ్య, మేఘనాథ్, సుధాకర్, మాధగోని సత్తయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆర్ఓఎస్ ఎఆర్వోస్ పిఓస్ లకు శిక్షణ

## - జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్లు సజావుగా నిర్వహించాలి.. ఆర్డిఓ

**గుండాల అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలో సోమవారం రోజున జరగబోయే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ ఆఫీసర్లు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు పోలింగ్ ఆఫీసర్లకు గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ ఎలక్షన్లు సజావుగా జరిగే విధంగా అధికారులు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని అన్నారు మండల బూతు లెవెల్ అధికారులతో సమావేశంలో పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు తాసిల్దార్ ఎస్ హరికృష్ణ ఎంపీడీవో చండీరాణి మండల పంచాయతీ అధికారి సలీం జంపాల రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.






# అధిష్టానం అవకాశం ఇస్తే రాజాపేట మండల జడ్పీటిసి టికెట్ బరిలో మామిడిగాళ్ల జాన్ బాబు

**రాజాపేట, అక్టోబర్ 6,(ప్రజా జ్యోతి):**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు రాజాపేట మండలం ఎస్సీ జనరల్ కావడంతో జెడ్పిటిసి బరిలో మండల పరిధిలోని పాముకుంట గ్రామానికి చెందిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ. ఎస్సి డిపాటిమెంట్ కానివినర్ మామిడిగాళ్ల జాన్ బాబు ఉండనున్నట్లు సోమవారం ఆయన రాజాపేట లోని విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా ఉంటూకాంగ్రెస్ జాండా మోసానని అన్నారు. ఎవోక్కానాడుకూడా పదవులు ఆశించలేదని అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజాపేట మండలం జెడ్పిటిసి ఎస్సి కావడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో నాకు ప్రతి గ్రామంలో ఉన్న పరిచయాలతో యువత




మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం గట్టగాళ్ల దాసు. పద్మ. చింతల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థులను పాఠశాల నుంచి గెంటేసిన యాజమాన్యం



**నల్గొండ ఆక్టోబర్ 6(ప్రజా జ్యోతి)**

పట్టణంలోని సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్ లో చదువుతున్న దళిత విద్యార్థులను ఫీజులు చెల్లించ లేదనే కారణంతో పాఠశాల నుంచి బయటికి గెంటివేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ (బి ఎస్) కింద విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు గత రెండేళ్లుగా ప్రభుత్వం ఫీజులు చెల్లించడం లేదు. దీంతో పాఠశాల యాజమాన్యం ఫీజు చెల్లించే వరకు పాఠశాలకు రావద్దని బయటికి గెంటివేసి ఎండలో నిలబెట్టారు. గతంలో కూడా పట్టణంలోని ఆల్ఫా ఉన్నత పాఠశాలలో బుక్స్, యూనిఫామ్ ఇవ్వకుండా అసలు పాఠశాలకే రావద్దని విద్యార్థులందరినీ బయటకు వెళ్లగొట్టిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పుడు మరోసారి ఈ.సంఘటన చోటుచేసుకుంది మరి ఇలాంటి పరిస్థితులలో జిల్లా యంత్రాంగం దళిత విద్యార్థులను పట్టించుకోకపోవడం చాలా బాధాకరం. ప్రభుత్వం నుంచి అన్ని రకాల వసతులు పొందుతున్న ప్రైవేటు పాఠశాలలు జిల్లా యంత్రాంగం చెప్తే కూడా వినకపోవడం అనేది వారి అహంకారానికి నిదర్శనంగా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితులలో జిల్లా యంత్రాంగం దళిత విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాల యాజమాన్యం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అర్థం కాలేదు. అధికారులకు, పాఠశాల యాజమాన్యానికి మధ్య అక్రమ లావాదేవీలు కొనసాగడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ సంఘటన పై దృష్టిసారించి పరిష్కారించే విదంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. కలెక్టర్ ను కలిసిన తల్లిదండ్రులు తమ విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో..పాలడుగు నాగార్జున, జగన్, గోలి రాము ,నామ శ్రీను, తెలగమల్ల నరేష్,అఖిల్. విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి పెంట శ్రావణి, ఎక్కలుదేవి ప్రసన్న భారతి లు ఎం.బి.బి.ఎస్ సిట్ సాధించడంతో వారిని సన్మానించారు.

**రాజాపేట, అక్టోబర్ 6(ప్రజా జ్యోతి )**

రాజాపేట మండల కేంద్రానికి చెందిన పద్మశాలి కుల బంధువులు పెంట రమేష్ కుమార్తె పెంట శ్రావణి, ఎక్కులదేవి బాలకృష్ణ కుమార్తె ప్రసన్న భారతి ముద్దుబిడ్డలు ఎంబిబిఎస్ సీటు సాధించారు.వారిని ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో



వారిని ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిన్న వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు ఆడెపు లక్ష్మీనారాయణ, గౌరవ సలహాదారులు బిరు సదానందం, ఆడెపు శ్రీశైలం, ఉపాధ్యక్షులు బిర్రు బాలకిషన్, ఆడెపు రాజు, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల సాయి కృష్ణ, సహాయ కార్యదర్శి బల్ల కృష్ణమూర్తి, గర్దాసు శ్రీశైలం, కోశాధికారి చుంచు నారాయణ, సభ్యులు పుట్టబత్తిని వెంకటేశం, పెంట రమేష్, స్వర్గం బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

## ప్రతి గ్రామంలో బలమైన అభ్యర్థులతో బీఆర్ఎస్ విజయ కేతనం ఎగరాలని పిలుపు

## కొప్పుల హరిదీప్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు

**ఆత్మకూర్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):**

ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్థానిక పిఎస్ గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన స్థానిక సంస్థల సమావేశంలో రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్ రెడ్డి పాల్గొని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

**ప్రతి గ్రామం బీఆర్ఎస్ జెండాతో మెరవాలి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆత్మకూర్ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే విజయం సాధించాలన్నారు.ప్రతి గ్రామ శాఖ, కార్యకర్తలు ఒకే తాటిపై కూర్చొని గెలిచే అభ్యర్థులను నిర్ణయించుకోవాలని సూచించారు.మండలంలోని అన్ని గ్రామాలకు నేను స్వయంగా ప్రచారానికి వస్తాను.ప్రతి బూత్ వద్ద బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం మా లక్ష్యం" అని హరిదీప్ రెడ్డి అన్నారు.

**కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేయాలి**

గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి కుటుంబాన్ని కలుసుకుని ఓటు కోరాలని ఆయన సూచించారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి చేస్తున్న అన్యాయాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన ఉప్పలయ్య యాదవ్, మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత, సింగారం మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాలే మల్లేష్, ప్రతికంఠం హేమలత రాజు, జిల్లా నాయకులు కాంబోజు భాను ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేష్, యాస రంగారెడ్డి, మామిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు లగ్గాని రమేష్ గౌడ్, నాయి నరసింహారెడ్డి, కోడిమాల యాదగిరి గౌడ్, పెండం పురుషోత్తం, మాజీ జిల్లా రైతు బంధు డైరెక్టర్ బీసు ధనలక్ష్మి, మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి. అజీముద్దీన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజు, చుంచు నాగరాజు, గజ్జెల్లి మహేష్, గడ్డం సతీష్ గౌడ్, నాతి మల్లికార్జున్, పంజాల రాజు, మహమ్మద్ అహ్మద్, యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్, ఏ. నూతల వంశీ కృష్ణ, కూరెళ్ళ మణికుమార్ తదితరులుపాల్గొన్నారు





# ద్విచక్ర వాహనం ఢీకొని కృష్ణారెడ్డి అని వ్యక్తి మృతి..

**నాగార్జునసాగర్ అక్టోబర్ 6(ప్రజా జ్యోతి)**

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక హిల్ కాలనీలో చోటుచేసుకుంది. సోమవారం నాగార్జున సాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హిల్ కాలనీకి చెందిన వెంకట కృష్ణారెడ్డి (58) ఆదివారం రాత్రి భోజనం చేసి తన ఇంటి ముందు వాకింగ్ చేస్తూ ఉండగా హిల్ కాలనీకి చెందిన షేక్ నాహీద్ తన ద్విచక్ర వాహనంపై బస్టాండ్ నుండి ఇంటికి వెళుతుండగా వాకింగ్ చేస్తున్న వెంకట కృష్ణారెడ్డిని బలంగా ఢీకొనడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడ నిస్థానికులు అతడిని చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానిక ఏరియా కమల నెహ్రూ



ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

# ప్రధాన రహదారిపై గుంతలకు మరమ్మతులు చేపట్టాలంటూ...! బిజెపి ఆధ్వర్యంలో వినతి

**మిర్యాలగూడ, అక్టోబర్ 06,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ ప్రధాన రహదారుల పై గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలుజరుగుతున్నాయని వెంటనే గుంతలను పూడ్చివేయాలని సోమవారంమిర్యాలగూడ ఆర్ అండ్ బి అధికారి కే శ్రీధర్ కి బిజెపి వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి కొంగరి



వెంకటరమణ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన రహదారులు కోదాడ, నల్గొండ,గుంటూరు రోడ్, సాగర్ రోడ్ల యందు ప్రధాన రహదారులపై మరి ముఖ్యంగా ఈదులగూడ చౌరస్తా,తడకమళ్ళ ఎక్స్ రోడ్ మిర్యాలగూడ ఫ్లైఓవర్ రోడ్డు లపై ప్రమాదకరంగా గుంతలు ఏర్పడి నిత్యం యాక్సిడెంట్లు జరుగుతు న్నాయన్నారు. వాహనదారులు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నా రన్నారు.ప్రధానరహదారులు ఇంత అధ్వానంగా ఉన్న సంబంధిత అధికారులు అలసత్వం వీడటం లేదన్నారు. తక్షణమే ప్రజా ప్రయోజ నార్థం పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. నాసిరకం మరమ్మతులు చేస్తూప్రజాధనం కూడా దుర్వినియోగంచేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే సంబంధిత అధికారులు దీర్ఘకాలిక మరమ్మత్తులు చేసి ప్రజలందరిని ప్రమాదాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి శ్రీనివాస్,యరెడ్ల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిమ్స్ పెట్టడం నేరం

**తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్**

**భువనగిరి,అక్టోబర్ 6**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని హైదరాబాద్ చౌరస్తా వద్ద పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో వెహికిల్ చెకింగ్ నిర్వహించడం జరిగింది.చెకింగ్ లో భాగంగా ఒక వ్యక్తి,తన కార్ కి బ్లాక్ ఫిలిమ్స్ పెట్టుకొని వెళుతున్న దృశ్యాన్ని చూసి వెంటనే పరిగెత్తుకుంటు వెళ్లి ఆ కార్ ని ఆపి అద్దాలపై పై పెట్టిన బ్లాక్ ఫిలిమ్స్ ను తొలగించడం జరిగింది.అదే విధంగా సెల్ ఫోన్ వాడుతు డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తిని పట్టుకొని ఫైన్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎంవీ ఐ యాక్ట్ ప్రకారం కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిమ్ అతికించడం నేరమని అన్నారు.కార్ లో ఎటువంటి కార్యకలాపాలు జరుగుతు న్నాయో, బయట వారికి కనబ డదని దీనితో నేరాలు చేసి తప్పించుకొనే అవకాశాలు



ఉన్నాయని. అన్నారు.అలాగే ఎవరైనా తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్సు ను రద్దు చేస్తామని అన్నారు.వాహనాలు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు.వెహికిల్ చెకింగ్ లో సబ్ ఇన్స్పెక్టర్లు లక్ష్మీ నారాయణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటుతో మాజీ కౌన్సిలర్ హఠాన్మరణం

## కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ దంపతులు

**మిర్యాలగూడ, అక్టోబర్ 06,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని 14వ వార్డు( రాంనగర్ )కు చెందిన తాజా మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ (ఆర్కే)








గుండెపోటుతో సోమవారం హఠాన్మరణం చెందారు. మిర్యాలగూడ బత్తుల లక్ష్మారెడ్డి అనుచర వర్గంలో ఒకరిగా చురుకైన పాత్ర పోషించే రామకృష్ణ గుండెపోటుతో అకస్మాత్తుగా చనిపోవడంతో ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తొలుత తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఉన్న రామకృష్ణ బిఎల్ఆర్ బ్రదర్స్ పేరిట బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించిన సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరి, బి ఎల్ ఆర్ తో పాటు వార్డు కౌన్సిలర్ గా గెలుపొందారు.వార్డు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందారు. నివాళు లు అర్పించిన ఎమ్మెల్యే దంపతులు :-రామకృష్ణ మరణ వార్త విని హైదరాబాద్ నుండి హుటాహుటిన బయలుదేరిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ సతీమణి మాధవి తో కలిసి రామకృష్ణ ఇంటికి చేరుకున్నారు.విగతజీవిగా ఉన్న సహచరుని చూసి ఎమ్మెల్యే కన్నీటి పర్యంతమయ్యారు. రామకృష్ణ పార్థీవదేహానికి ఘనంగానివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే దంపతులు ఓదార్చారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకోపుల సైదులు, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, క్రికెటర్ జానీ, బెజ్జం సాయి, నాయకులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు లో శ్రీనివాస్ కి చోటు

**నిడమానూరు, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):**

గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డులో నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్ కు కరాటేలో “మిడిల్ పంచ్ విభాగంలో” తన ప్రతిభను గిన్నిస్ బుక్ చోటు దక్కింది. గత 2నెలల క్రితం గిన్నిస్ బుక్ అవార్డు ప్రిలిమినరి కి ఎంపికైన ఆయన ఈనెల 5న తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైనగరం సివేట్ కాలేజీ లో నిర్వహించిన గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు కరాటే డిస్ ప్లే లో పాల్గొని 3 నిముషాల్లో మిడిల్ పంచ్,30 అప్పర్ బ్లాక్స్, 30 అర్కిన్ , 30గ్రోయింగ్ కిక్స్, చేయాల్సి ఉండగా శ్రీనివాస్ 55పంచెస్, 42 బ్లాక్స్,38 ఫ్రాంట్ అర్కిన్, 32 గ్రోయింగ్ కిక్స్ కొట్టి గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు లో తన పేరును నమోదు చేసుకున్నారు. పోతుగంటి శ్రీనివాస్ కరాటే లో దాదాపు 20 ఏండ్లు గా 10వేల మంది ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ఆత్మరక్షణకు కరాటే లో శిక్షణ అందిస్తన్నాడు. ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆత్మరక్షణకు కరాటే శిక్షణ అందించి ఎంతో మంది విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయి లెవల్ లో అవార్డు లు సైతం అందించారు. ప్రస్తుతం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆత్మరక్షణ విద్యను అందిస్తున్నారు. ఎన్నో ఏండ్ల కృషి, పట్టుదలగా శ్రీనివాస్ కరాటే శిక్షణ అందించడంతో పాటు కరాటే లో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన మెలకువలను నేర్చుకునేందుకు కరాటే లో శిక్షణ పొంది కరాటే ను మరింత విస్తృతం చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నో అవార్డులను ఆయన సాధించినప్పటికి గిన్నిస్ బుక్ లో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించాలని నిరంతరం









సాధన చేశారు. ఆదివారం నిర్వహించిన గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ లో తన పేరు నమోదు కావడం తో ఆనందం వ్యక్తం చేశారు. దింతో ఆయనకు ప్రముఖులు స్నేహితులు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు

# దసరా క్రికెట్ లీగ్ విజేత గా క్లియో జట్టు

**మిర్యాలగూడ, అక్టోబర్ 06,( ప్రజాజ్యోతి ):**




పట్టణంలోని స్థానిక హౌజింగ్ బోర్డ్ కాలనీలోని క్లియో స్పోర్ట్స్ మైదానం లో వారం రోజుల పాటుగా జరుగుతున్న "దసరా క్రికెట్ లీగ్" టోర్నమెంట్ లో సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో క్లియో జట్టు విజేతగా నిలిచింది.చేతన్ క్రికెట్ అకాడమీ సూర్యపేట మరియు క్లియో క్రికెట్ అకాడమీ మిర్యాలగూడ మధ్య ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరు నందు క్లియో జట్టు 16 పరుగులతో విజయం సాధించిందని టోర్నమెంట్ నిర్వాహకులు కోచ్ కావలి వెంకన్నతెలిపారు.టోర్నమెంట్ లో ఆల్ రౌండర్ ప్రతిభను కనబరిచిన ధీరజ్ రామస్వామి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ఎంపికయ్యాడు.బెస్ట్ బ్యాట్స్ మన్ గా మంజునాథ్, బెస్ట్ బౌలర్ గా ఈశ్వర్, బెస్ట్ ఫీల్డర్ గా సాధిక్ పాషా మరియు ఫైనల్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా డోలా కృష్ణలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు రామకృష్ణ,రాజు,అనుదీప్, మస్తాన్ అతిధులుగా సాయి కృష్ణ, జవహర్ లాల్, జోసెఫ్ పాల్గొన్నారు.

# నాలుగు దుకాణాలలో దొంగతనాలు





**చౌటుప్పల్, అక్టోబర్ 6 ( ప్రజా జ్యోతి )**

: చౌటుప్పల్ బస్టాండ్ దగ్గరలో సర్వీస్ రోడ్డులో గల అపోలో ఫార్మసీ మెడికల్ షాపుతో పాటు పక్కనున్న మరో మూడు షాపులలో గుర్తు తెలియని దొంగలు పడి కౌంటర్లలో ఉన్న నగదు తో పాటు సీసీ కెమెరాల డి వి ఆర్ బాక్సులను కూడా ఎత్తుకెళ్లారు. చౌటుప్పల్ ఎస్సై కే యాదగిరి తెలిపిన వివరాలు ప్రకారం రోజు మాదిరిగానే ఆదివారం రాత్రి అందాజ 11:30 గంటలకు అపోలో ఫార్మసీ తో పాటు పక్కనున్న షాపులను కూడా క్లోజ్ చేసి షట్టర్ లకు తాళం వేసి వెళ్లిపోయారు. సోమవారం ఉదయం 7 సమయంలో షాపులను తెరిచి చూడగా ఫార్మసీ కౌంటర్ వద్ద అన్ని చిందర వందరగా ఉండి వెనక డోర్ బ్రేక్ చేసి ఓపెన్ చేసి ఉంది, కౌంటర్ లో ఉన్న రూ. 35,550 నగదు, సీసీ కెమెరా డి వి ఆర్ బాక్స్ ను, అదేవిధంగా వాళ్ళ షాప్ తో పాటు పక్కనే గల హైమావతి పూజ స్టోర్స్ లో రూ. 5వేలు నగదు, డివిఆర్ బాక్స్, మహాదేవ్ డ్రైఫ్రూట్స్ కిరణా షాప్ లో కొంత నగదు, సిసి కెమెరా డివిఆర్ బాక్స్, అలివేలు పూజ స్టోర్ లో రూ. 4900 ల నగదు, సిసి కెమెరా డి వి ఆర్ బాక్స్ లను గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లారు. అన్ని షాపుల వెనక డోర్లు కూడా బ్రేక్ చేసి ఉన్నాయి, ఎవరూ లేని సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వాటిని తొలగించుకొని పోయినారు. బాధితుల ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గా ఎస్సై యాదగిరి తెలిపారు.

# శాంతియుత వాతావరణంలో ఉర్స్ ఉత్సవాలు నిర్వహించాలి..

## నల్గొండ డి ఎస్పి శివరాం రెడ్డి

### దర్గా ఉర్సు ఉత్సవాల నివేదికను డి ఎస్పి శివరాం రెడ్డి కి అందజేత



నల్గొండ ఆక్టోబర్ 6(ప్రజా జ్యోతి) అక్టోబర్ 9న ఘనంగా నిర్వహించే ఉర్స్ ఎ షరీఫ్ ఏర్పాట్లపై ఇనాంధారులు, ముతవల్లీలు, ఉరుసు కమిటీ వారి తో చర్చించిన డీఎస్పీ శివరాంరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంధం ఊరేగింపులు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నల్లగొండలో హజరత్ సయ్యద్ లతీఫ్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు కులమతాలకు అతీతంగా జరుగుతున్న పెద్ద పండుగ అని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అన్ని రకాల ఏర్పాట్లు పోలీస్ శాఖ ను%శీ%చి అందిస్తామని వెల్లడి%శీ%చారు. ఉర్స్ ఎ షరీఫ్ ఉత్సవాలనుశాంతియుతంగా నిర్వహించాలని డి ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్సు కమిటీ ఉపాధ్యక్షులు హాశం, కమిటీ సభ్యులు అయ్యుబ్ ఖాన్, ఫెరోజ్, ఇనాంధారులు, ముతవల్లీలు సమీఉల్లా ఖాద్రి, ఉబేదుల్లా ఖాద్రి, సల్మాన్ ఖాద్రి, సబ్ రేస్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు...

# కడప జిల్లాలో మరోమారు భారీ వర్షం

## మైదుకూరు ప్రాంతంలో నీట మునిగిన పంటలు

### పంట నీట మునగడంతో ఉల్లి రైతుల ఆందోళన

**కడప,**

మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుండి పడినటువంటి అధిక వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీట మునగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉల్లి పంట సాగు చేసిన రైతులు ధరలు లేక ఒకవైపు అల్లాడుతున్నారు. ప్రస్తుతం తిరిగి వర్షానికి నీట మునగడంతో ఉల్లి గడ్డలు మాత్రం పనికిరావని దిగాలు చెందుతున్నారు. గత వారం రోజుల నుండి మినుము, వేరు శనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేసిన రైతుల పంటల పొలాల్లో నీరు అధికంగా వచ్చి చేరిందని విత్తనాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు. సోమవారం తెల్లవారుజాము నుండి పడిన వర్షం వలన మైదుకూరు మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె, గంజికుంట, ఉత్సలవరం, వనిపెంట, చాపాడు మండల పరిధిలోని ద్వారకానగరం ,జడ్జీగారి కొట్టాలు గ్రామాల పరిధిలో గత వారం రోజులుగా సాగుచేసిన పంటలు నేలపాలయ్యాయి. సాగు ఖర్చులు పెరిగి వ్యవసాయం భారం అవుతుందని దానికి తోడు ప్రకృతి వైపరీత్యాల వలన విత్తనాలు, ఎరువులు దెబ్బతింటుండడంతో అధిక భారం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఉల్లి సాగు చేసిన రైతులు ధరలు లేక అల్లాడుతున్నారు. ప్రస్తుతం క్వింటా రూ.500 కు నామమాత్రంగా కొనుగోలు చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షం పడడంతో ఉల్లిగడ్డలను సేకరించేవారు కనిపించే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను గుర్తించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## హైదరాబాద్ పాతబస్తీ విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్,**

అమెరికాలో హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి మృతిచెందారు. మూడు రోజుల క్రితం డల్లాస్‌లో దుండగుడి కాల్పుల్లో మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్ మరణించిన విషయం తెలిసిందే. తాజాగా చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చంచల్‌గూడకు చెందిన షెరాజ్ మెహతాబ్ మొహమ్మద్ (25) చనిపోయారు. ఆదివారం ఇల్లినాయిస్ ఈవెన్‌స్టన్ వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించినట్లు తెలుస్తున్నది. విషయం తెలుసుకున్న అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఉన్నత అవకాశాల కోసం తమ కుమారుడు అమెరికాకు వెళ్లి చనిపోయాడంటూ షెరాజ్ తండ్రి అల్తాఫ్ మొహమ్మద్ కన్నీటిపర్యంతమయ్యారు. మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు.

# అసాంఘిక కార్య కలాపాలకు అడ్డాగా మారిన రియల్ స్టేట్ వెంచర్లు

## పోలీస్ నిఘా పెంచాలని కోరుతున్న ప్రజలు వాకర్లు

**భువనగిరి,అక్టోబర్ 6**

(ప్రజాజ్యోతి)భువనగిరి,పట్టణ మరియు,పరిసర ప్రాంతాల రియల్,స్టేట్ వెంచర్లు అసాంఘిక, కార్యకలాపాలకు నిలయాలుగ, మారుతున్నాయి రోజు,రోజుకి తగ్గుతున్న పోలీస్ నిఘా.అదే అదునుగా,రెచ్చిపో తున్న పోకిరీలు. మద్యం మరియు, గంజాయి బ్యాచ్ నిండా 20ఏళ్ళు కూడ నిండని వారు, గంజాయి ని సేవిస్తూ మత్తులో, ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి.వెంచర్ లలో ఉదయం పూట,మరియు సాయంత్రం పూట,ప్రశాంతత కొరకు వాకింగ్ కివెళ్లాల్లన్న అక్కడ కొంత మంది మధ్యం మరియు గంజాయి సేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయం భయం!వాకర్స్ కి మరియు సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిన వైనం. పోలీస్ శాఖ వారు నిఘా,పెంచి కేసులు,నమోదు చేసి సామాన్య,ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని పట్టణ మరియు,మండల ప్రజలు కోరుతున్నారు.

# బిఆరెస్ ఇంటి దొంగలతో జాగ్రత్త

- నమ్మినవారిని మోసం చేయొద్దు
- ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి వస్తా..
- స్థానిక ఎన్నికల్లో విజయం మనదే
- రెండుసార్లు ఎమ్మెల్యేగా నా గెలుపులో మీ పాత్ర వెలకట్టలేనిది
- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)





ఎన్నికలు రెండు రోజుల ముందు నమ్మినవారిని మోసం చేయొద్దని, బిఅరెస్ పార్టీ నుండి పోటీ చేసే కార్యకర్తలు వెన్నుపోటు పొడిచే ఇంటి దొంగలతో జాగ్రత్తగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హెచ్చరించారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్లో బిఅరెస్ పార్టీ స్థానిక ఎన్నికల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బిఅరెస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ ఎన్నికల్లో పలు పార్టీలు వాళ్లు జిమ్మిక్కులు అడుతారు కావున కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గెలుపు మనది అనుకోని తిరగాలి. మనది అధికారం ఉన్నప్పుడు చాలా మంది కాంగ్రెస్ వాళ్లు పార్టీలోకి వచ్చి అధికారం పోగానే పార్టీ మారరన్నారు. దానివల్ల పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను విస్మరించము. కావున ఆ తప్పులను మరలా జరగనియం. రెండు సార్లు ఎమ్మెల్యేగా నా గెలుపులో మీ పాత్ర వెలకట్టలేనిది. మీ గెలుపు కోసం తప్పకుండా ప్రతి గ్రామం తిరుగుత ప్రతి ఇంటికి వస్తా విజయం సాధిస్తాం. దండం పెట్టి చెపుతున్న నమ్మినవాళ్లను మోసం చేయకండి. పార్టీ ఏదైనా ఉంటే నిక్కచ్చిగా పని చెయ్యాలి. పార్టీ కార్యకర్తలు అండదండగా ఉండాలి. చేతులు జోడించి చెపుతున్న మోసం చేయకండి. పోటీదారు మీద కోపం ఉంటే తిట్టండి, కొట్టండి కానీ మోసం చేయకండి. పార్టీ అన్నిరకాలుగా అండగా ఉంటుందని సహాయ సహకారాలు అందిస్తామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భూదాన్ పోచంపల్లి మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే విజయం సాధించాలన్నారు. ప్రతి గ్రామ శాఖ, కార్యకర్తలు ఒకే తాటిపై కూర్చొని గెలిచే అభ్యర్థులను నిర్ణయించుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాలకు నేను స్వయంగా ప్రచారానికి వస్తాను. ప్రతి బూత్ వద్ద బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం మన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, బిఅరెస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్, సింగిల్ విండో ఛైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ బత్క లింగు స్వామి, ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనర్సింహ, గునిగంటి మల్లేష్ గౌడ్ బిఅరెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కురుపాం ఘటన ప్రభుత్వం నిర్లక్ష్యమే

**కూటమి ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలి**

**ఒక్కో కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి**

**పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్**

విజయవాడ

కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలనా వైఫల్యంతో ముక్కు పచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

# పెట్రోల్ బంకు వద్ద కారులో మంటలు

**అప్రమత్తం అయి**

**మంటలు ఆర్పిన సిబ్బంది**

హైదరాబాద్,

హైదరాబాద్ పంజాగుట్టలో పెద్ద ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంకులో కారులు సడెన్ గా మంటలు చెలరేగటంతో ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. వెంటనే అలర్ట్ అయిన సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సోమవారం పెట్రోల్ కొట్టించడానికి వచ్చిన కార్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే స్పందించిన పెట్రోల్ పంపు సిబ్బంది.. అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పేశారు. దీంతో పెట్రోల్ బంకుకు ప్రమాదం తప్పటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు.